# శశీ ఐ లవ్ యూ!



ఇల్లు ప్రశాంతంగా తోచింది విశాలాక్షికి. భర్త ఆఫీసుకెళ్ళాడు. ఉదయం హడావిడిగా తాగిన కాఫీ రుచి తెలియలేదు.

విడిచిన బట్టల్ని పెరట్లోకి తీసుకెళుతూ గదిలోకి చూసింది.

అశ్వని ఇంకా నిద్రపోతూనే ఉన్నాడు. ఈ రోజు పరీక్ష లేదు కామోసు. వంకీకి తగిలించిన అతని బట్టల్ని కూడా తీసుకుందామని కొడుకును లేపింది.

"తొమ్మిది కావచ్చింది. ఇంకా ఏం నిద్రా!"

"ఊ" అని కుడి వైపుకు మరలి పడుకున్నాడు అశ్వని.

"ఉతికేందుకు నీ బట్టలు తీసుకోమంటావా?"

"సరే" అని మూలిగాడు.

"వీడింతే"

ఒడలి రాధాకృష్ణ




## కళ్యాణి, సూర్యకిరణ్‌ల పెళ్లి!

ప్రముఖ నటి కళ్యాణి, మలయాళ దర్శకుడు సూర్య కిరణ్‌లకు వచ్చే సంవత్సరం జనవరిలో పెళ్లి జరుగనుంది. మలయాళ భామైనా, పదహారణాల తెలుగు పిల్లలా నటించి, ఆంధ్రప్రేక్షకుల చేత శెభాష్ అనిపించుకున్న నటి కళ్యాణి. బాలనటుడిగా ఇప్పటికే రెండు మార్లు జాతీయ అవార్డులు పొందిన వ్యక్తి సూర్యకిరణ్. అయితే తరువాత ఆయన దర్శకుడిగా మారాడు. ఇద్దరూ సినీ రంగానికే చెందినవారవడం, చాలాకాలంగా ఇద్దరూ ఒకరంటే మరొకరు ఇష్టపడుతుండడంతో పెద్దలూ వీరి పెళ్ళికి పచ్చజెండా ఊపారు. జనవరి నెలాఖరులో పెళ్ళి జరగవచ్చని తెలుస్తోంది.

అనుకుంటూ షర్టు జేబులో ఉన్న పెన్ను కాగితాలు తీసి పక్కన పడేసింది. ప్యాంటు జేబులో చేయి ఉంచి రుమాలు, రుమాలుతోపాటు బయటకు వచ్చిన వస్తువును చూసి స్థాణువయింది విశాలాక్షి.

ఆమె పెద్దగా చదువుకోలేదు. కానీ టీవీలో బాగా పబ్లిక్కయిన సినిమాలు, ఇవి అలవాటే.. అవి కండోమ్స్.

దొడ్లో గుడ్డలు పడేసి గదిలోకి వచ్చింది. కొడుకు నిర్వాకంతో ఆమె ఒళ్ళు కుతకుత లాడిపోతోంది.

అశ్వని నిద్రలేచి కూర్చుని ఉన్నాడు. "ఏమిటి ఇది" అతని మీదికి కండోమ్స్ ప్యాకెట్ విసిరేసింది.

"అంత మనోనిగ్రహం లేకుండా వున్నావన్నమాట?"

"కొన్ని ప్రశ్నలకు జవాబులుండవు" దించిన తలను పైకెత్తకుండానే అన్నాడు. దొడ్లో చెట్టుమీద కాకుల రొద తప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది.

"పరీక్షలకు ప్రిపరేషన్ అంటే ఇదేనన్నమాట!

రాత్రి పదకొండు గంటలకు అక్కడనుంచేనా?"

అశ్వని నుంచి మాటలు లేవు.

క్షణం ఆగి "నిన్ను చెడిపొమ్మని అనను. కానీ మరో ఆడపిల్ల జీవితాన్ని నాశనం చేయకు" తిరిగి పలికింది.

తల్లి వెళ్ళిన తరువాత వాకిలికేసి చూశాడు అశ్వని. మంచం మీదకు విసరబడ్డ కండోమ్స్ ప్యాకెట్‌ని చేతిలోకి తీసుకున్నాడు. శశిరేఖ గుర్తుకొచ్చింది.

శశిరేఖ తండ్రి రఘుపతి లెక్చరర్. తనకు సబ్జెక్టులో డౌట్స్ వుంటే ఆయన్ని కలుస్తుంటాడు అశ్వని.

* * *

"శశిరేఖా మాస్టారు ఉన్నారా?"

"ఆ ఉన్నారు. అవునూ రేపటినుంచి పరీక్షలు కదా బాగా చదువుతున్నావా?"

"ఆ యేదో!"

"అంతేలే బ్రిలియంట్స్ ఎప్పుడూ అలాగే చెప్తారు. లోపలున్నారు వెళ్ళు" అంది నవ్వుతూ.

వరండాలోని వాలుకుర్చీలో పడుకొని ఆపరేషనల్ రీసెర్చ్ పుస్తకం చదువుతున్నాడు రఘుపతి.

"రావోయ్ అశ్వనీ రా రా!"

"నమస్తే సార్!"

"రా అలా కూర్చో! రేపట్నించి పరీక్షలు కదూ!"

"దాన్నిగూర్చే కొన్ని డౌట్స్ ఉంటేను" అడిగాడు.

ఆపరేషన్స్ రీసెర్చ్ చాప్టర్స్‌ని బ్రీఫ్‌గా హైలెట్ చేసి చెప్తున్నాడాయన. ఇంపార్టెంట్ ఎలిమెంట్స్‌ని నోట్ చేసుకుంటున్నాడు అశ్వని.

కుర్చీలోంచి లేస్తూ రఘుపతి "ఏమైనా అనుమానాలుంటే సాయంత్రం ఆరు గంటలకు రా, మరోసారి డిస్కస్ చేద్దాం!"

అశ్వని తలూపి బయటకు వచ్చాడు. మొక్కలకు నీళ్ళు పెడుతూన్న శశిరేఖ 'బెష్టాఫ్ లక్' అంది నవ్వుతూ.

ఆమె నవ్వుతో జత కలుపుతూ గేటు తీసుకొని బయటకు నడిచాడు అశ్వని.

చదువుతున్నాడన్న మాటేగానీ అశ్వని మనసంతా శశిరేఖపైనే వుంది. ఎలాగో పగటిపూట గడిచింది.

టైమ్ చూసుకున్నాడు అశ్వని. ఆరు కావచ్చింది. పంక్చువాలిటీకి, సమయపాలనకి రఘుపతిగారు చాలా ప్రాముఖ్యతనిస్తారు.

ఉరుకులు పరుగుల మీద రఘుపతి గారింటికి చేరుకున్నాడు అశ్వని. బయట గేటు తీసుకొని లోపలికెళ్ళాడు. వరండాలో వెహికిల్ చూసిన తరువాత రిలీఫ్ ఫీల్ అయ్యాడు.

"మాష్టారూ!" దగ్గరగా చేరవేసిన తలుపుల మీద తట్టి పిలిచాడు. ఇల్లు అతి నిశ్శబ్దంగా ఉంది. విషయం అర్థంకాక తలుపు బార్లా తెరిచాడు.

హాల్లోనూ ఎవరూ లేరు. లోపల చడీ చప్పుడు లేకపోవడం వింతగా తోచింది అశ్వనికి. మరో రెండు అడుగులు ముందుకు నడిచే సరికి శశిరేఖ గది నుంచి పాట వినిపిస్తోంది.

ఆ ఇల్లు అశ్వనికి చిరపరిచయం. నడవకు కుడి ప్రక్క గది నుండి చేరవేసిన తలుపుల నుండి "ఏ లడకా హై దీవానా.. కుచ్ కుచ్ హోతాహై" నుంచి పాట వినిపిస్తోంది. అది శశిరేఖ గది. శశి ఇంట్లోనే ఉంది. అటుగా నడిచి చేరవేసిన తలుపులు తెరిచాడు అశ్వని.

అప్పుడే స్నానం చేసి, చుట్టుకున్న టవల్‌ను విడదీసి, తను నగ్నమై, విదిల్చి, తడినద్దుకోబోయి, అలికిడి విని, ఉలిక్కిపడి, టవలు చేతుల జారి, అనాచ్ఛాదితమైన శరీరంతో అశ్వనిని చూసి అచేతనమైంది శశిరేఖ.

అశ్వని స్థాణువయ్యాడు. కళ్ళు అతని నిమిత్తం లేకుండా పెద్దవై మరింత పెద్దవై ముఖమంతా పరుచుకున్నాయి.

వెన్నెల శిఖరం.. ఒక ఆకాశం.. ఒక నేల.. ఒక పూలతోట. తనదంతా పారదర్శకం. అశ్వని వెన్నులో వరదలాంటి జలదరింపు. అప్రయత్నంగా తనకేసి నడిచి తనకు ఎదురైన అప్పుడే ప్రపంచాన్ని చూసిన పసివాడిలా విచిత్రంగా వింతగా తిలకిస్తూ ఉండిపోయాడు.

వంగి టవలునందుకొని తనకద్దుపెట్టుకుందామన్న ధ్యాసే మరిచింది శశిరేఖ.

రఘుపతి మాటలతో బాహ్యస్మృతిలోకి వచ్చాడు అశ్వని. "నుంచుండిపోయావే మోయ్! అలా కూర్చోక" అశ్వని భావరహితమైన చూపులతో రఘుపతిని చూశాడు.

టవల్‌నందుకొని శశిరేఖ ప్రక్కకు తప్పుకుంది. రఘుపతిగారిని డౌట్స్ అడిగి తిరిగి ఇంటికి చేరాడు.

చదువుకుందుకు కూర్చుని పేజీలు తిప్పుతూన్న అశ్వనికి ఏదీ మనసుకెక్కడం లేదు. అక్షరాలు అల్లుకుపోయి ఉన్నాయి. పుస్తకానికీ చూపుకూ నడుమ స్పష్టత లేని తెరలు, మసకబారిన బొమ్మలు.

పుస్తకం మూసేశాడు అశ్వని. గదిలో లైటు తీసేశాడు. తలుపు దగ్గరగా చేరవేసి బయటకు పోతున్న కొడుకుని హాల్లో పడుకొని ఉన్న విశాలాక్షి చూసింది.

"పది గంటలప్పుడు ఎక్కడికిరా" రెట్టించింది.

"టీ తాగి వస్తాను"

"నేను తయారుచేసేదాన్ని కదా!" అశ్వని వినిపించుకోలేదు. గాలి షికారుకెళ్ళింది. వీధి నిశ్శబ్దమయింది. వీధిలోకి రాగానే అశ్వనిలో ఒకరకమైన ఉద్విగ్నత.

శశిరేఖ చదువుతూన్న పుస్తకాన్ని మడిచేసింది. గది తలుపులు తెరిచి వంట గదివైపు నడిచి మంచినీళ్ళు తీసుకుంది. రఘుపతి అప్పుడే నిద్రపోయాడు. మంచంలో అహల్య కదలికలు. చిన్న చెల్లెళ్ళని నిద్రాదేవత ఎప్పుడో ఆవహించింది. మంచినీళ్ళు తాగి, ఫ్లాస్క్ టేబుల్‌పై ఉంచి గది లోపలికి వెళ్ళి తలుపేసింది.


లైటు ఆర్పబోయి అప్రయత్నంగా కిటికీ వైపు చూసింది. కిటికీకావల అశ్వని. త్రుళ్ళిపడి తనకేసి చూసుకుంది శశిరేఖ. 'థాంక్ గాడ్' ఒంటిన చీరతోనే ఉంది. చేతులతో సైగ చేసింది "ఏమిటి" అని!

జవాబు లేదు. చూపు మరల్చాడు.

శశిరేఖకు తెలియని భయం కలిగింది.

భయమా? అదీ అర్థం కాలేదు. యాంత్రికంగా కిటికీ ప్రక్కగా ఉన్న తలుపును తెరిచింది శశిరేఖ.

లోపలికి వచ్చి అశ్వని ఆమెను హత్తుకొని



## నగరంలో ప్రణయం

నగరంలో ప్రణయం
కాల్చిన ఇనుముపై జారిన
ఒక నీటిబొట్టు
మండిస్తుంది హృదయాన్ని అది
కానీ మిగిల్చేది పొగమాత్రమే
నగరంలోని ప్రణయం
వెర్రి వేగంతో
పరుగులుతీసే పొగబండి నుంచి
మరో బండికి విసిరేసిన గులాబి
రెండు బళ్ళ మధ్య పడి
అది నలిగి నేలపాలవుతుంది
మిగిలేది రక్తపు మరక మాత్రమే
నగరంలోని ప్రణయం
ఒక గది వేదికే,
ఒక జత చెప్పులు
పదునైన రాళ్ళు తగిలి
అవి అరిగిపోతున్నాయి
మిగిలేది ఒక సొట్ట మాత్రమే!
అగ్నిపరీక్షలు ముగిసిన ప్రేయసి
అంతర్ధానమయే సొట్ట అది
నగరంలో ప్రణయం
నగరంలోని ఆకాశంలాగే
వుందని మనకు తెలుసు,
కానీ కనబడేవి గోడలు మాత్రమే
నగరంలోని ప్రణయం
ముద్దాయి మింగే
ఆఖరి విషగుళిక
ఆ మాత్ర రుచి తీపో, చేదో
అతనికి తెలియదెప్పటికీ!

- మలయాళ మూలం :
కె. సచ్చిదానందన్
తెలుగు సేత : ఎల్.ఆర్.స్వామి

అల్లుకుపోయాడు. విడిపించుకోబోయింది శశిరేఖ. కానీ ఆ విడిపించుకోవడంలో బలం లేదు. వద్దంటూనే ఉంది. కానీ శరీరం విచ్చుకుంటూనే ఉంది.

నాలుగు నయనాలు, రెండు శరీరాలూ సర్వం ఏకమై.. అతడు ఆమెలో అదృశ్యమయ్యాడు.

తలుపు మీద సవ్వడి విని ఉలిక్కిపడింది శశిరేఖ. "అర్ధరాత్రి అయినా ఆ చదువులేందే! పన్నెండు గంటలదాకా చదివేది, ఏడు గంటలకు లేవబోయేది" బయట నుండి తల్లి కేకలు.

అతడి నుండి విడివడి తనను సరిచేసుకుంది శశిరేఖ. నగ్నమైన అతని శరీరంపై దుప్పటి కప్పి లేచింది.

కళ్ళు తెరిచిన అశ్వనికి చాలా క్షణాలు తన స్థితి ఏమిటో అర్థం కాలేదు. చివరకు అర్థమై తనను సరిదిద్దుకున్నాడు.

"థాంక్స్" అశ్వని.

"సేమ్ టు యు" అంది శశిరేఖ నవ్వుతూ. బయటకు వెళ్ళబోతూన్న అశ్వనిని చేయి పట్టి ఆపి అతడి తలలో చిక్కుకున్న మల్లెపూవును విదిలిస్తూ "ఇదే నువ్వు సారీ అని చెప్పి ఉంటే చెంప పగలగొట్టేదాన్ని"

నవ్వుకున్నాడు. ఆనందంతో చిక్కటి చీకట్లో కలిశాడు అశ్వని. ఆ మరునాడు.. ఆ మరునాడు పరీక్షలు గడిచినంత కాలం శశిరేఖ గది కిటికీ అశ్వనికి ఆవాసమయింది.

చివరి పరీక్ష రాసి ఇంటికి వచ్చిన అశ్వనిని 'ఎలా ఉంది ఈ రోజు పరీక్ష' అడిగింది తల్లి విశాలాక్షి.

"అన్నీ బాగా రాశానమ్మా!" అశ్వని సంతోషంగా పలికాడు.

"నిన్ను ఒకమాట అడగనా?" అంది నిర్మలంగా తల్లి.

"ఏమిటమ్మా ఆ మాట?" వంట గదిలో తల్లికి దగ్గరగా కూర్చుంటూ అడిగాడు అశ్వని.

"పరీక్ష రోజుల నుంచి గమనిస్తున్నాను ఏమిటా తిరుగుళ్ళు?"

తల్లి ఇలా అడుగుతుందని అనుకోలేదు అశ్వని. సిగ్గయ్యాడు, తలవంచుకున్నాడు. కనుకొనల చివర నుండి కొడుకును గమనించసాగింది విశాలాక్షి.

"ఆరోగ్యానికి అది అంత మంచిదికాదు"

“తను ఆరోగ్యమేనమ్మా” అప్రయత్నంగా అన్నాడు.

చివుక్కున తలెత్తి కొడుకుకేసి చూసింది.

“ఏ అమ్మ కన్నబిడ్డయినా ఆడపిల్లే. ఆ పిల్ల కంటి నీరు మంచిది కాదు. పెళ్ళిగాని పిల్లయితే పెళ్ళిని గూర్చి ఆలోచించు. అలా కాకుంటే చెంపలేసుకుని దూరంగా జరిగిపో”

“తల్లిగా చెబుతున్నావామ్మా?”

“తల్లిగానూ, ఆడదానిగా కూడా!”

* * *

శశిరేఖను చూసుకునేందుకు పెళ్ళివారు వస్తున్నారు.

తల్లికి శ్రమ ఈయలేదు శశిరేఖ. పెళ్ళిచూపులకు తగిన అలంకరణలను అంతకు పూర్వమే స్నేహితురాలు పూర్తిచేసి వెళ్ళింది. అహల్య మొదటిసారిగా కూతుర్ని అబ్బురంగా చూసింది. తన కూతురేనా అనిపించింది. తన దిష్టే తగులుతుందేమో అన్నంత అందంగా కనబడుతోంది.

బయట కారు ఆగింది. పెళ్ళివాళ్ళు వచ్చినట్లున్నారు. అహల్య హడావిడిగా బయటకు నడిచింది. సహజ కుతూహలం. కారు నుండి దిగుతూన్న ప్రకాష్‌ను చూసింది శశిరేఖ. ఫోటోలోను, అతను ఒకేరీతిలో ఉన్నారు అనుకుంది.

“మరో పది క్షణాల వరకు మాత్రమే మంచి ఘడియలు. అమ్మాయిని రమ్మనండి” అహల్య కేసి చూశాడు రఘుపతి. కళ్ళకున్న గ్లాసుల్ని తీసి తుడిచి పెట్టుకొని శశిరేఖను చూశాడు ప్రకాశ్. శశిరేఖ చూపు తిప్పుకోనివ్వని సౌందర్యం ప్రకాష్‌ని కట్టిపడేసింది. అనుమానం అక్కరలేదు. వారికి శశిరేఖ నచ్చింది.

“అబ్బాయి ఏమీ మాట్లాడటం లేదు. అమ్మాయిని ఏమన్నా అడగాలనుకుంటే..”

ప్రకాశ్ తలూపాడు ఏమీ లేదన్నట్లుగా.

గదిలోకి వచ్చి కుర్చీలో రిలాక్స్ అవుతూ తనకు ప్రకాశ్ నచ్చాడా అని ఆలోచించింది శశిరేఖ. నచ్చినా నచ్చకపోయినా తను అతని ఆహ్వానాన్ని ఒప్పుకుంది.

“సింధూరి హోటల్‌లో మా తమ్ముడు మీతో పర్సనల్‌గా మాట్లాడాలనుకుంటున్నాడు” పిల్లవాడి అక్క మాటలు రఘుపతికి రుచించలేదు.

శశిరేఖ ‘సరే’ అంది.

సింధూరీ హోటల్. విశాలమైన హాలు. అక్కడొకటి అక్కడొకటి విసిరివేయబడ్డ టేబుల్స్, టేబుల్ చుట్టూ మనుషులు. విస్పరింగ్‌గా మాట్లాడుకుంటున్నారు. కలబోసుకుంటూ హాలంతా మసక వెలుతురు.

“ఆడవాళ్ళు చీర ఇంత అందంగా కట్టుకుంటారని నాకు తెలియదు” శశిరేఖనే చూస్తూన్న ప్రకాశ్ సమాధానం లేని ప్రశ్న. నవ్వింది శశిరేఖ.

“డైరెక్ట్ టాపిక్‌కి వస్తాను. మీరు నాకు నచ్చారు. మరి నేను..”

శశిరేఖ తలూపింది.

“ఇది దేనికి సంకేతం”

“యు ఆర్ ఓకే”

“మీరేమి తీసుకుంటారు”

“సింధూరిలో కాఫీ బాగుంటుంది”

చాలామంది మగవాళ్ళకు మళ్ళే కాఫీ సిప్ చేస్తూ పలికాడు ప్రకాశ్. “నాకూ కొన్ని బలహీనతలున్నాయి. అవి బలహీనతలు కాకపోవచ్చు. కోర్కెలు అనుకోండి. నాకు సంబంధించిన ప్రతి వస్తువుకు నేనే మొదటివాణ్ణి కావాలి!”

“మీరు గమనించే ఉంటారు. ఎక్కడో వెస్ట్రన్ సొసైటీలో ఉండే విచ్చలవిడితనం మనకూ అంటుకుంది.”

ఈ సంభాషణ ఎక్కడికి దారి తీస్తోందో శశిరేఖకు అర్థమవుతోంది. పెదవి కదిలి మరో మాట మాట్లాడబోతూన్న ప్రకాశ్‌ని చేయెత్తి వారించింది శశిరేఖ.

“ఐ అండర్‌స్టాండ్ యువర్ ఫీలింగ్స్! నేనూ అలాగే.. నాకు సంబంధించిన వస్తువులన్నీ నావే”

ఆత్మవంచన? తనలో తాను ప్రశ్నించుకుంది.

“హాయ్ శశీ!” తల తిప్పిన శశిరేఖ ఎదురుగా కూర్చున్న ప్రకాశ్‌ని చూసి శశిరేఖకేసి క్వశ్చన్ మార్క్ ముఖం పెట్టాడు అశ్వని.

“సారీ! పరిచయం చేయలేదు కదూ! హి ఈజ్ మిస్టర్ ప్రకాశ్.. టి సి యస్ లో వర్కు చేస్తున్నారు. నన్ను చూడ్డానికి వచ్చారు.”

శశిరేఖ ప్రకాశ్ కేసి తిరిగి “ఇతను మిస్టర్ అశ్వని, మా నాన్నగారి దగ్గర చదువుకున్నాడు.”

రెండు చేతులూ కలుసుకొని విడిపోయాయి.

“ఒన్ మోర్ కాఫీ ప్లీజ్” చెప్పాడు ప్రకాశ్.



## అమ్మయ్య!

అమ్మయ్య! ఎట్టకేలకు శిల్పాశెట్టి, చెల్లెలు షమితాశెట్టికి ఓ అవకాశం ఇప్పించగలిగింది. అది కూడా తను నటించే సినిమాలో రెండో హీరోయిన్‌గా షమితను తీసుకోవడం విశేషం. ఈ అక్కాచెల్లెళ్ళిద్దరూ ఒకే సినిమాలో హీరోయిన్లుగా చేస్తుండడంతో బాలీవుడ్ అందరూ దీనిగురించే ప్రత్యేకంగా చెప్పుకుంటున్నారు. చూద్దాం సినిమాలో ఏం చూపిస్తారో? ఎలా కనిపిస్తారో?

# సన్మార్గం అంటే?

వైరాగ్యం రెండు విధములు. అపర వైరాగ్యం. పరవైరాగ్యం. ఇహలోక పరలోకములందు అనాసక్తి. త్రిగుణములందు ఇచ్ఛారాహిత్యం వైరాగ్యం అని పతంజలి యోగశాస్త్రం చెబుతోంది.

విషయాసక్తుడయిన మానవుడు క్షణక్షణం మృత్యువుకు దగ్గరవుతున్నాడు. సన్మార్గంలో నడిచేవాడికి మోక్షఫలసిద్ధి తప్పక లభిస్తుంది. సన్మార్గం అంటే ఏమిటి? వనితా విత్తం వంటి విషయాలకు దూరంగా వుండటం, సంతోషంతో ప్రసన్న హృదయుడై సదా సమతుల్యతను పాటించటం, భూత దయ కలిగి వుండటం, సుఖదుఃఖాలు శీతోష్ణములు వంటి ద్వంద్వాలకి అతీతంగా మెలగడం, ఋజు ప్రవర్తనము, సహనం కలిగి వుండటం అంతరింద్రియ బహిరింద్రియ నిగ్రహం కలిగి వుండటం అవసరం అని గురువు బోధిస్తున్నాడు. వాటిని ఆచరించేవాడు ఎక్కడవున్నా అమృత పదవిని పొందినట్లే అని శాస్త్రాలు చెబుతున్నాయి.

జనన మరణాలతో కూడిన ఈ జన్మ శాశ్వతం అని ప్రాపంచిక విషయాల మీద దృష్టి లగ్నం చేసేవాడు ఆత్మ హింస చేసుకుంటున్నట్లు భావం. ఇట్లాంటి బంధాలనుంచీ విముక్తుడయి.. తనువు అంటే ఈ దేహం కాదని ఆత్మ అని అది పరమాత్మలో భాగమని తెలుసుకొని జ్ఞానవంతుడయినవాడికి మోక్షం సులభంగా సిద్ధిస్తుంది. **- రాధామనోహరన్**

"మేము మంచి టాపిక్‌లో ఉన్నప్పుడు మీరొచ్చారు" సప్లయర్ నుండి కప్పు అందు కుంటూ పలికాడు ప్రకాశ్.

"మీ భార్య ఎలా ఉండాలనుకుంటున్నారు మీరు?" అడిగాడు ప్రకాశ్.

నవ్వాడు అశ్విని.

"శశిరేఖలాంటి అమ్మాయిలా వుండాలని కోరుకుంటున్నా" ఆ అమ్మాయి శశిరేఖే అయితే నా జీవితం ధన్యమవుతుంది" అన్నాడు అశ్విని.

శశిరేఖ అశ్విని చెంపను చెళ్ళున కొట్టింది.

"థ్యాంక్స్" ప్రకాశ్ బిల్లు డబ్బుల్ని ప్లేటులో ఉంచి లేచాడు. శశిరేఖ అంతే విసురుగా లేచి ప్లేటులో నోటును ప్రకాశ్ ముందుకు విసిరి తన పర్సు నుండి డబ్బు తీసి ప్లేటులో ఉంచింది.


"ఇలా ఎందుకు చేశావ్?"

"ఎందుకంటే ఇది నిజమూ.. నువ్వంటే ఇష్టమూను!"

శశిరేఖకు దగ్గరగా నిలిచి ముఖాన్ని రెండు చేతులలోకి తీసుకున్నాడు.

"నమ్మమంటావా?"

కళ్ళార్పకుండా నీటి చెలమలవుతూన్న చూపులతో అశ్వనిని చూడసాగింది.




"నాకు తెలుసు ఇది అబద్ధమని. కళ్ళు మోసం చెయ్యొచ్చు. మాట మోసం చెయ్యొచ్చు. కానీ స్పర్శ మోసం చేయలేదు. ఒకసారి మన ఇంటి మనీని గుర్తు చేసు కుంటే!"

"అభ్యంతరాలు లేకుండా ఒప్పగించుకు న్నందుకు జాలినా.."

కాదని తలూపాడు అశ్విని.

"ఓ తప్పు జరిగి పోయింది. లేటుగాన యినా దానిని సరిదిద్దుకోవాలనే ఆలోచన.. అందులో నాకూ భాగముందిగా!"

"నేను ఏనాడూ దాన్ని నీతో డిస్కస్ చేయలేదే!"

"నిజమే! నేను ఎవరితోనూ చర్చించలేదు. నాలోనూ తర్కించుకోలేదు."

"నా కళ్ళల్లో ఏదో పోగొట్టుకున్న దైన్యం చూసి అమ్మ అడిగింది!.. కారణం అప్పుడు అర్థమయింది పోగొట్టుకుంటున్నది నిన్నని!"

"అబద్ధం! మీ మదర్ ఆ ఆడపిల్లకన్యాయం చేయొద్దని అని ఉంటుంది. అందుకే ఈ ముగింపు. మీ అమ్మకు నా ధన్యవాదాలు. జాలితో ఈ ఇష్టమూ వద్దు.. ఈ పెండ్లీ వద్దు" వెళ్ళబోతూన్న శశిరేఖను ఆపాడు అశ్విని.

ఆమె మోమును అరచేతుల మధ్యకు తీసుకొని "శశీ" ఆర్ద్రతగా పిలిచాడు అశ్విని.

"నా కళ్ళలోకి చూడు. జాలే కనిపిస్తోందో.. ప్రేమో కనిపిస్తోందో.." అతని కళ్ళలోకి చూసే కొద్దీ తనెందుకో ఓడిపోతున్నట్లు తోచింది శశి రేఖకు.

చరచరా నడిచి వెళ్ళిపోయింది శశిరేఖ.

"శశిరేఖనా.. రఘుపతిగారి అమ్మాయి కదూ!" అంటూ వెనక నుండి విశాలాక్షి పలక రించింది అశ్వనిని.

"అవునమ్మా"

"అయితే"

అవునని తలూపాడు అశ్విని.

"మరి అలా వెళ్ళిపోయిందే?"

"తన మీద ఇష్టం కాదని, చేసిన తప్పును దిద్దుకునే ప్రయత్నమని ఆమె నమ్మక.. ఇట్స్ ఓన్లీ ఎ టెంపరరీ"

అశ్వనికి తెలుసు, తప్పకుండా తనకు దగ్గరవుతుందని.

"రేపు నువ్వు, నాన్న రఘుపతిగారితో మాట్లాడండమ్మా!"

కొద్ది రోజులుగా మనసును బాధిస్తూన్న కొడుకు చేసిన తప్పు ఆ క్షణంలో ఆ మాటతో తొలగిపోయింది.

విశాలాక్షికి ఇప్పుడు తృప్తిగా ఉంది. ❋